రంజాన్ ప్రార్థనలకు ప్రత్యేక ఏర్పాట్లు

సైదాబాద్, ఏప్రిల్ 10 : రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్)ను పురస్కరించుకుని గురువారం సైదాబాద్ ఉజ్జాలా షా- ఈద్గా, అక్బర్‌బాగ్ ఈద్గా, మాదన్నపేట ఈద్గాల్లో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లను, టెంట్లను, తాగునీటి వసతి, పార్కింగ్ వంటి వసతులను ఏర్పాటు చేశారు. ఈద్గాలల్లో జరిగే ప్రార్థనల సందర్భంగా ఈద్గాలకు తరలి వచ్చే మైనార్టీ సోదరులకు ఇబ్బందులు కలుగకుండా జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, శానిటేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. సైదాబాద్ ఈద్గాలో మలక్‌పేట ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ పార్టీలకు చెందిన ముస్లిం నాయకులు, ప్రముఖులు నమాజ్ చేయనున్నారు. ప్రార్థన సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైదాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ పర్యవేక్షణలో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

ఇంకుడు గుంతలపై అవగాహన

ఉప్పల్, ఏప్రిల్ 10 : ప్రపంచ ధరిత్రి దినోత్సవంలో భాగంగా ఉప్పల్ హేమనగర్ కమ్యూనిటీ పార్కులో యోగ, షటిల్ సభ్యులు బుధవారం ఇంకుడు గుంతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భం గా పార్కును శుభ్రం చేసి, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. భూగర్భ జలాలు పెంపొందించేవిధంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. చంద్రమౌళి, మోహన్‌రావు, కవిత, శారద, ధనలక్ష్మి, రాజేశ్, ప్రసాద్‌రెడ్డి, గిరి, రవియాదవ్, సుశీల, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రాజు, హరిపాల్, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం

కందుకూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు. ఏప్రిల్ 10 : రాష్ట్ర ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహా రెడ్డి, మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందన్నారు. కాగా వారి హామీల్లో కేవలం మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం తప్ప ఇతర హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. రూ.500లకే గ్యాస్, రూ.10లక్షల ఆరోగ్య శ్రీ పథకం, గృహలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత లాంటి పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతుందని కానీ ఈ పథకాలు ఎక్కడా కూడా అమలు కావడం లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలలో ఒక్క హామీ మాత్రమే అమలవుతుందన్నారు. ఎంపీ ఎన్నికల్లో గెలవడానికి మరోమారు కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ విధానాలను ఎండగట్టి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం కోసం తామందరం కష్టపడి పని చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేస్తా మ న్నారు. కార్యకర్తలు సమష్టిగా పని చేసి చేవెళ్ల గడ్డపై మరోమారు గులాబీ జెండాను ఎగురవేయాలని కోరారు.

నేడు కార్యకర్తల సమావేశం

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. శ్రీశైలం హైదరాబాదు జాతీయ రహదారి పెద్దమ్మ దేవాలయం వద్ద ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అరుణోదయ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డిని కలిసిన అరుణోదయ కాలనీ సభ్యులు

హయత్‌నగర్, ఏప్రిల్ 10 : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని అరుణోదయ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో నూతన కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి వారికి శాలువా కప్పి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కళ్లెం శంకర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుంగ నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మధుసూదన్‌రెడ్డి, మల్లారెడ్డి, రాములు యాదవ్, హరిప్రసాద్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ధోబీఘాట్ స్థలాన్ని కాపాడాలని వినతి

తహసీల్దార్ మాధవికి వినతి పత్రం అందజేస్తున్న రజక సంఘం నాయకులు

బడంగ్‌పేట, ఏప్రిల్10: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగర్‌గుల్‌లో ఉన్న సాకిరేవు స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని నాదర్‌గుల్ రజక సంఘం నాయకుడు బాలు రజక ఆధ్వర్యంలో బాలాపూర్ తహసీల్దార్ మాధవి రెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. రజక సంఘానికి గతంలో కేటాయించిన స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. చాలా మంది ఇప్పటికి ధోబీఘాట్‌గా ఉపయోగించుకుంటున్నారని తెలపారు. సంఘం పేరు మీద ఆ స్థలాన్ని కేటాయించాలన్నారు. కొంత మంది ఆ స్థలాన్ని కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన తహసీల్దార్ మాధవిరెడ్డి వెంటనే స్థల పరిశీలన చేయిస్తానని వారికి తెలిపారు. ఆ స్థలం కబ్జా కాకుండా చూస్తామని, ఎవరి పేరు మీదకు ఎక్కించడానికి వీలు లేదని సూచించారు.

లైంగికదాడి.. వ్యక్తి అరెస్టు

కాచిగూడ, ఏప్రిల్ 10 : యువతిపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై సుభాష్ కథనం ప్రకారం.. సత్యానగర్‌కు చెందిన అశోక్‌కుమార్ కుమారుడు అఖిల్ ప్రైవేటు ఉద్యోగి. గోల్నాకకు చెందిన 29 ఏండ్ల యువతిని మభ్యపెట్టి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. అయితే.. సదరు యువతి పెండ్లి చేసుకోవాలని కోరగా.. ఇదిగో.. అదిగో ఉంటూ తప్పించుకుతిరుగుతున్నాడు. దీంతో యువతి తనను మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని.. బుధవారం అఖిల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

హోమియోపతి వైద్యాన్ని ప్రోత్సహించాలి

శామ్యూల్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆయుర్వేద రీసెర్చ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి

సైదాబాద్, ఏప్రిల్ 10 : ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా సైదాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ సంస్థలో బుధవారం డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హనీమాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హనీమాన్ కాంస్య విగ్రహానికి ఆయుర్వేద రీసెర్చ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోమియోపతి వైద్య విధానం, వైద్య ప్రాముఖ్యతను వివరించారు. ఆయూష్ వైద్యులందరూ తమ తమ వైద్య విధానాలను ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ బిస్వో రంజన్ దాస్ మాట్లాడుతూ డాక్టర్ శామ్యూల్ హనీమాన్ జీవిత చరిత్ర వాటి విశేషాలను, హోమియోపతి వైద్యం గురించి వైద్య ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాకేత్ రామ్, డాక్టర్ అశ్వక్ అహ్మద్, డాక్టర్ క్రిస్ ఆంటోని, లైబ్రేరియన్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి బీఎల్ ఆర్ ట్రస్ట్ కృషి

ఇమామ్, మోజన్‌లకు దుస్తులు పంపిణీ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, ఏప్రిల్ 10 : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కాప్రా డివిజన్, సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ సందర్భంగా మసీద్ ఇమామ్, మోజన్‌లకు బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్పీకర్ చేతుల మీదుగా నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి బీఎల్ఆర్ ట్రస్ట్ కృషి చేయడం హర్షణీయమని, ముఖ్యంగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా దుస్తులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ.. కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహ్మద్ బద్రుద్దీన్, నాయకులు ఎస్ఏ.రహీం, మహ్మద్, నయూం, కరీం,అక్బర్, రియాజ్ పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీలు , తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంచాలి

చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించాలని నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురంలోని నాగార్జున మాంటిస్సోరీ, ఐఐటీ ఒలంపియాడ్ స్కూల్‌లో బుధవారం చిన్నారులకు స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వైస్ చైర్‌పర్సన్ రజిని విఠల్‌రెడ్డి, సీఏవో శేషారావు, డీన్ ఎస్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

–వనస్థలిపురం

బైక్ దొంగలు అరెస్ట్

కందుకూరు. ఏప్రిల్ 10 : ద్విచక్ర వాహనాల దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ మక్బూల్ జానీ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కొంగరకలాన్ గ్రామానికి చెందిన తెపర్ల బీమేశ్, కొట్ర యాదయ్యలు 17సంవత్సరాల బాల నేరస్తుడితో కలిసి కందుకూరు, యాచారం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో మోటరు వాహనాలను దొంగిలిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం కందుకూరు మండల కేంద్రంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అటుగా వస్తున్న వారిపై అనుమానం వచ్చి వారిని పట్టుకొని విచారించగా. కందుకూరు. యాచారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నట్లు ఒప్పు కున్నారు. వారి వద్ద నుంచి పల్సర్ బైక్, స్ప్లెండర్‌బైక్‌తో పాటు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

ప్లాట్‌ఫారంపై వృద్ధుడు మృతి

కాచిగూడ, ఏప్రిల్ 10 : ప్లాట్ ఫారంపై వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(45) శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం – 2 చివర్లో మంగళవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ రంగు ఫుల్ చొక్క, గోధుమ రంగు ప్యాంట్ ఉన్నది. ఎత్తు 5.3 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నా రు.

కులగణనపై ఒత్తిడి తేవాలి

కాచిగూడ,ఏప్రిల్ 10: కులగణన చేపట్టే విధంగా బీజేపీ సీనియర్ బీసీ నాయకులు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి వేలాది మందితో జాతీయస్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రధాని బీసీగా ఉండి బీసీలకే అన్యాయం చేస్తున్నాడని, కులగణనను పరిష్కరించకుంటే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సామ బాల్‌రెడ్డికి నివాళి

సామ బాల్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి

చంపాపేట, ఏప్రిల్10: సామ బాల్‌రెడ్డి జీవితమంతా సమాజసేవకే అంకితం చేశారని చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. దివంగత నేత చంపాపేట మాజీ సర్పంచ్ సామ బాల్‌రెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా బుధవారం చంపాపేట చౌరస్తా సమీపంలోని నేతాజీ యువజన సంఘం కమ్యూనిటీ హాల్ ముందున్న ఆయన విగ్రహం వద్ద చంపాపేటకు చెందిన పలు సామాజిక సంఘాల నాయకులు, పలు పేద వాడల ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. సామ బాల్‌రెడ్డి చిన్న కుమారుడు డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, పెద్ద కుమారుడు సామ నర్సిహారెడ్డి వేర్వేరు సమయాల్లో హాజరై తన తండ్రి బాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రి సామ బాల్‌రెడ్డి చంపాపేట గ్రామ పంచాయతీ సర్పంచుగా 28 సంవత్సరాలు, భాగ్యనగర్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పదవి బాధ్యతల్లో ఉండి ప్రజలకు అనేక సేవలందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బైగళ్ల రవీందర్, నాయకులు కట్ట వెంకటేశ్, మెట్టు సంజీవరెడ్డి, మెట్టు వెంకట్‌రెడ్డి, మాతంగి యాదగిరి, మంత్రి జగన్, శ్రీపాల్‌రెడ్డి, రఘు నందన్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, మాతంగి నర్సింహ, బెక్కం లక్ష్మీనారాయణ, గోపాల్ ముదిరాజ్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం..

ఆయన పెద్దకుమారుడు సామ నర్సింహారెడ్డి చంపాపేటలోని తన సొంత గృహం విద్యాబోధిని పాఠశాల ఆవరణలో తన తండ్రి జ్ఞాపకార్థంగా సుమారు 300 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి మనుమండ్లు సామ గౌతంరెడ్డి, సామ వంశీధర్ రెడ్డి, నాయకులు సామ సురేందర్‌రెడ్డి, కట్ట వెంకటేశ్, ఏడె శంకర్, ఖాదర్, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ చోరీ

కాచిగూడ, ఏప్రిల్ 10 : చార్జింగ్ పెట్టిన ఖరీదైన సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం, మంచాల, ఆరుట్ల ప్రాంతానికి చెందిన వెంకట నర్సింహారెడ్డి కుమారుడు చాడ కృష్ణమోహన్‌రెడ్డి ప్రైవేటు ఉద్యోగి. బెంగళూర్‌కు వెళ్లడానికి బుధవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. ప్లాట్‌ఫారం–3లో సెల్‌ఫోన్‌ను చార్జింగ్ పెట్టాడు. ఇదే అదునుగా దొంగలు సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

చర్లపల్లి, ఏప్రిల్ 10 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ప్రముఖ పారి శ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యం పేర్కొన్నారు. బుధవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కుషాయిగూడ పారిశ్రామి కవాడలో ఉత్తరాంధ్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రధాన రహదారులతో పాటు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందు కురావాలని ఆయన సూచించారు. సేవాసమితి ఫౌండర్, అధ్యక్షుడు తారకేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కందుకూరు. ఏప్రిల్ 10 : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని దన్నారం, బేగరికంచె, బాచుపల్లి, వావిళ్ల కుంటల నుంచి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,ప్రచార కమిటీ మెంబర్ మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి, మేయ ర్ పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

హయత్‌నగర్, ఏప్రిల్ 10 : బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హయత్‌నగర్‌లోని ఎస్‌వీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించబోయే కాలనీ సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఆత్మీయ సమ్మేళనానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌లోని డీర్ పార్కు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను కలిసి కోరినట్లు వెల్లడించారు.

ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించాలి

- రెండు వేల పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- అధికారులు, శ్రీరామ, హనుమాన్ ర్యాలీ నిర్వాహకులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 10 : శ్రీరామ నవమి శోభాయాత్ర, హనుమాన్ వీర విజయయాత్రను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. బుధవారం సిద్దంబజార్‌లోని తారా ఇంటర్నేషనల్ హోటల్‌లో 9 ప్రభుత్వ శాఖలు, శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి యాత్రల నిర్వాహకులతో కలిసి కో – ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏసీపీలు శంకర్, రఘు, జయపాల్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, జీహెచ్ ఎంసీ సర్కిల్ –14 అధికారులు, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, హార్టికల్చర్, ఆర్ అండ్ బీ, ఎక్సైజ్, టీఎస్ఆర్టీసీ అధికారులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఉత్సవ నిర్వాహకులు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా యాత్రను నిర్వహించాలని సూచించారు. యాత్ర సజావుగా సాగేందుకు రెండు వేల మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

నిర్వాహకులు సహకరించాలి

17న శ్రీరామ నవమి శోభాయాత్ర, 23న హనుమాన్ వీర విజయయాత్ర సజావుగా సాగేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు . దారి పొడవునా జీహెచ్ఎంసీ అధికారులు గుంతలు లేకుండా చూడాలన్నారు. చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు అడ్డుగాలేకుండా.. ఊరేగించే విగ్రహాలకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్నారు. యాత్ర కొనసాగించే మార్గంలో జలమండలి అధికారులు తాగునీటిని సమకూర్చాలని అన్నారు. కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, రాఖేశ్ జైస్వాల్, శ్రీరామ ఉత్సవ సమితి ప్రతినిధులు గోవిందరాథి, డాక్టర్ భగవంత్‌రావు, కరోడిమల్, మహేందర్‌వ్యాస్ మాట్లాడుతూ.. దారి పొడవునా చెట్ల కొమ్మలు లేకుండా చూడాలని అన్నారు. పోలీసులు భక్తులను తోసి వేస్తున్నారని ఇలాంటివి జరుగకుండా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షిస్తూ యాత్ర పూర్తయిన అనంతరం విద్యుత్ వ్యవస్థను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్‌రావు, సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, డీఐలు మధుకుమార్, నాగార్జున, ఎస్సైలు కిరణ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్, నరేశ్, శ్వేత, ప్రతిభ, జగదీశ్, రామ్‌కిషన్, అబ్దుల్ రషీద్, నిర్వాహకులు వైకుంఠం, బాబు గురు, కృష్ణ, ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Date: 11-04-2024.

The general public are hereby informed that my clients 1) Smt. P. Hindumathi, W/o. K. Ashoka Chari has entered into an agreement of sale with 1) Smt. K. Vanaja, D/o. K. Laxma Reddy, W/o. K. Niranjan Reddy, R/o. Chandubatla Village, Nagarkurnool Mandal and District, Presently R/o. H.No. 12-11-629/A/14/1, LN Nagar, Warasiguda, Secunderabad, Sitaphalmandi, Hyderabad, T.S. to purchase the land bearing Plot No. 122/3, North Part (Middle Part), admeasuring 125 Sq.yards or 104.51 Sq.mtrs. in Survey Nos. 743 Part, 746 Part, 748 Part, 749 Part and 750 Part, situated at Nadergul Village, Balapur Revenue Mandal, Under Badangpet Municipal Corporation, Ranga Reddy District and bounded by: North: 30' Wide Road, South: Plot No. 122/3 South Part, East : Plot No. 122/3 North Part (East Side), West: Plot No. 1223 North Part (West Side) for a valid sale consideration and my client paid earnest money to her. If any person or persons having any objection / objections may contact the under signed with relevant original documents within 3 days from this public caution notice. Otherwise my client will proceed with sale transaction and thereafter claims will not be entertained.

Sd/- **DANDU PRABHU GOUD,**
Advocate
H.No. 11-15-24/2, Flat No. 501,
B-Block, Hima Sai Poojitha Apts.,
Doctors Colony, Saroornagar, Hyd-35,
Cell: 7013210013.